https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 228 | కర్నూలు | మంగళవారం, 2 జనవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# తాడేపల్లిలో న్యూ ఇయర్ వేడుకలు

- సిఎం జగన్‌ను ఆశీర్వదించిన పండితులు



**అమరావతి, జనవరి1(శ్రీచక్ర) :**

ఏపీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక, న్యూ ఇయర్ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సీఎస్ జవహర్ రెడ్డి కేక్ కట్ చేయించారు. ఈ క్రమంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. నూతన సంవత్సరం సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌ను టీటీడీ వేదపండితులు, దుర్గగుడి వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌కు స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు, టీటీడీ క్యాలెండర్, డైరీలను టీటీడీ అర్చకులు అందించారు. ఇక, దుర్గ గుడి వేదపండితులు అమ్మవారి చిత్రపటం, క్యాలెండర్, ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో క్రమంగా పెరుగుతున్న కరోనా

## తాజాగా 636 కేసులు నమోదు

**న్యూఢిల్లీ, జనవరి1(శ్రీచక్ర) :**



దేశంలో కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా తాజాగా 636 కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4వేల 394కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. గడిచిన 24 గంటల్లో కరోనాతో ముగ్గురు మరణించారు. కేరళలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతిచెందినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. గత వారంలో రోజుల కరోనా కేసులను పరిశీలిస్తే రోజురోజుకు కరోనా కేసులు క్రమంగా పెపెరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ చెబుతోంది. ప్రస్తుత ఎన్ ఫెక్షన్ కేసులకు ప్రధాన కారణం కొత్త వేరియంట్ జెఎన్1 అని డాక్టర్లు అంటున్నారు. అయితే ఇటీవల నమోదు అయిన కరోనా కేసుల్లో అత్యంత తీవ్ర ప్రభావం చూపేవి కావని... రోగులు త్వరగా కోలుకుంటున్నారని చెబుతున్నారు. చాలా మందిలో తేలికపాటి లక్షణాలు కనిపిస్తున్నా యని చెబుతున్నారు. ఈ క్రమంలో కరోనా కొత్త కేసులు పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. బయటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. 2019లో మొదలైన కరోనా.. ఇంకా దేశాన్ని విడిచి పోలేదని.. దాని ప్రభావం ఇంకా ఉందని అంటున్నారు. నాలుగేళ్లు గా దేశవ్యాప్తంగా 4.5 కోట్లు మంది కరోనా బారిని పడ్డారు. 5.3 లక్షల మందికి పైగా చనిపోయారు.

# జపాన్‌లో తీవ్ర భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.6గా నమోదు
- సునామీ హెచ్చరికలు జారీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**టోక్యో, జనవరి 1 (శ్రీచక్ర) :**

నూతన సంవత్సరం 2024 మొదటి రోజున జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6 నమోదయింది. సోమవారం ఉత్తర మధ్య జపాన్‌లో సంభవించినట్టుగా అంతర్జా తీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి. పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా బలమైన భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించాయి. నీగాటా, టొయామా పరిధిలోని తీర ప్రాంతాల్లో సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ ఇషికావా హెచ్చరించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4:10 గంటల సమయంలో ఈ తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో జపాన్ పశ్చిమ తీర ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. హై స్పీడ్ ట్రైన్లను జపాన్ ప్రభుత్వం నిలిపి వేసింది. తీవ్ర భూకంపం నేపథ్యంలో అణు విద్యుత్ ప్లాంట్లలో తనిఖీలు చేయనున్నామని హకురికి ఎలక్ట్రిక్ పవర్ తెలిపింది. సునామీ హెచ్చరికల నేపథ్యంలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని వాతావరణ సంస్థ 'ఇషికావా' అప్రమత్తం చేసింది. ప్రజలు వీలైనంత త్వరగా ఎత్తైన ప్రాంతం లేదా సమీపంలోని భవనాలపైకి ఎక్కాలని కోరింది. వాజిమా సిటీ తీరంలో అలలు ఒక మీటర్ కంటే ఎక్కువ ఎత్తులో ఎగసిపడినట్టు స్థానిక మీడియా 'ఎన్‌హెచ్‌కే టీవీ' పేర్కొంది. కాగా ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం అందాల్సి ఉంది. 2011లో జపాన్‌లో భారీ భూకంపంతో సునామీ వచ్చింది. అనేక పట్టణాలుగా దెబ్బతిన్నాయి. ఫుకుషిమా అణు కేంద్రం కూడా దెబ్బతిన్న విషయం తెలిసిందే. న్యూఇయర్ సెలబ్రేషన్స్ లో ఉన్న జపాన్ దేశానికి షాక్.. అత్యంత భారీ భూ కంపం వచ్చింది. రిక్టర్ స్కేల్ పై 7.5 తీవ్రతగా నమోదైంది. కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్ కమ్ చెప్పే సమయంలో.. తెల్లవారుతూనే జపాన్ ప్రజలు బ్యాడ్ న్యూస్ విన్నారు. ఇషికావా కేంద్రంగా ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ వాతావరణ శాఖ ప్రకటించింది. నీగాటా, టొయామా, యమగటా, ఫుకుమా, హ్యోగో, ప్రిఫెక్చర్ తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు ఇవ్వటంతోపాటు.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదే విధంగా అలలు 5 మీటర్ల కంటే ఎత్తులో ఎగసిపడే అవకాశాలు ఉన్నాయని.. ప్రజలు అందరూ సముద్రం నుంచి దూరంగా వెళ్లాలని సూచించింది. గతంలో సునామీలు విరుచుకుపడినప్పుడు కూడా 7.5 తీవ్రతతలోనే భూకంపాలు వచ్చాయి. దీంతో జపాన్ దేశం వణికిపోతుంది. భూకంపం సముద్రంలో రావటంతో.. సునామీ వల్ల ఎలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అనే భయం వెంటాడుతుంది.సునామీ అలలు తీరానికి రావటానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు అధికారులు. ఈలోపు తీర ప్రాంత ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.న్యూఇయర్ వేడుకలు చాలా వరకు సముద్ర తీరాల్లో ఏర్పాటు చేశారు. జనం కూడా ఎక్కువగా ఆయా ప్రాంతాలకు తరలి వచ్చారు. ఈ క్రమంలోనే అధికారులు అప్రమత్తం అయ్యారు.

# గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, మంత్రులు

**హైదాబాద్,జనవరి1(శ్రీచక్ర) :**

రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైకి సీఎం రేవంత్ రెడ్డి న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. రాజ్ భవన్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ గవర్నర్ దంపుతలకు పుష్పగుచ్చం ఇచ్చి విషెస్ చెప్పారు. సీఎంగా రేవంత్ రాజ్ భవన్ కు వెళ్లడం ఇదే తొలిసారి. రేవంత్ వెంట మంత్రులు కొండా సురేఖ, సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉన్నారు. అంతకుముందు సెక్రటేరియట్ లో కొత్త ఏడాది హంగామా కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విషెస్ చెప్పారు మంత్రులు. మంత్రి సీతక్క రేవంత్ ను కలిసి విషెస్ చెప్పారు. ఇందిరాగాంధీ ఫోటోను రేవంత్ కు బహుమతిగా ఇచ్చారు. అధికారులు, మినిస్టర్స్, పరస్పరం న్యూఇయర్ విషెస్ చెప్పుకున్నారు. మరోవైపు సీఎంను కలిసేందుకు జనం క్యూకట్టారు. సెక్రటేరియట్ చుట్టూ సీఎం రేవంత్ కటౌట్స్ ఏర్పాటు చేశారు.



# 21వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

- సాంస్కృతిక కార్యక్రమాలతో నిరసనలు

**విజయవాడ, జనవరి 1 (శ్రీచక్ర) :**

అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిరసనలు తెలిపారు. సిఎం జగన్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పలు రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేసారు.అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిరసనలు తెలిపారు. సిఎం జగన్ తమకు ఇచ్చిన.. (మిగతా 2లో..)

## సంపాదకీయం

# 'బడు 'ద్దాయులకు బుద్ధి చెప్పే పని !

తెలంగాణలో కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహాన్ని తీసుకుని వచ్చేలా సిఎం రేంవత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఒక్కో నిర్ణయం తీసుకుంటోంది. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు మాత్రం భుజాలు తుడుముకుంటున్నారు. తమ బండారం బయటపడి, అప్పుల వ్యవహారం తెరపైకి రావడంతో ఎదురుదాడి కార్యక్రమాలతో వస్తున్నారు. అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తారు. అలాగే రేంవత్ రెడ్డి కూడా తన ప్రతిభను చూపిస్తున్నారు. ప్రజల పక్షాన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆరు గ్యారెంటీల అమలకు చర్యలు తీసుకుంటూనే...బిఆర్ఎస్ అధికారంలో ఉండగా తీసుకున్న తిరోగమన చర్యలను సరిదిద్దే క్రమంలో అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా బడిలేని ఊరు ఉండకూడదని...మూసేసిన పాఠశాలలను తెరిపించాలని ఇచ్చిన ఆదేశం..తెలంగాణ చరిత్రలో ఓ విప్లవాత్మకమైన నిర్ణయంగా చూడాలి. అంటే బడుద్దాయిలకు బుద్ధి చెప్పేలా..చెంప చెళ్లుమనిపించేలా చర్యలకు ఆదేశించారు. అలాగే మెగా డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. ఇదొక్కటి చాలు..ప్రభుత్వ చిత్తశుద్ధికి.. ఇకపోతే ఈ చర్యతో గత ప్రభుత్వం ఎంతటి దారుణానికి ఒడిగట్టిందో కూడా తెలుసుకోవచ్చు. కార్పోరేట్ స్కూళ్లకు మేలు చేసేలా ప్రభుత్వ స్కూళ్లను మూసేసారు. డిఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులు పొట్ట కొట్టారు. ఈ నిజాలు బయటకు వస్తుండడంతో కవిత, కెటిఆర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, జగదీశ్ రెడ్డిలు మెల్లగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. స్కూళ్లను తెరిపించడంతో పాటు, టీచర్ల నియామకాల కోసం చర్యలు తీసుకోవడం పేదలకు ఎంతో లబ్దిచేకూర్చే నిర్ణయంగా చూడాలి. టీచర్ల బదిలీల విషయంలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగా అక్రమాలకు పాల్పడింది తెలిసిందే. టీచర్లు రోడ్డెక్కినా పట్టించుకోకుండా దారుణంగా ఇబ్బందులకు గురిచేశారు. ఇకపోతే మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో వేలాదిమంది నిరుద్యోగులకు ఇది మేలుచేసే చర్య కానుంది. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందించా ల్సిందే. ఈ మేరకు 'మెగా డీఎస్సీ' నిర్వహణపై విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ సారి డీఎస్సీ నిర్వహణ సజావుగా జరిగేలా న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకు సాగాలని అధికారులు భావిస్తున్నారు. ఫిబ్రవరి లేదా మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుంది. ఆ లోగా డీఎస్సీ నిర్వహించాలంటే అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని... ఎలాంటి ఆటంకాలు లేకుండా న్యాయపరమైన సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొనసాగించి... పోస్టులు, గడువు పెంచి కొనసాగించే అవకాశాన్నీ అధికారులు పరిశీలిస్తు న్నారు. గత ప్రభుత్వం మొత్తం 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయగా.. ఇందులో స్కూల్ అసిస్టెంట్ 1,739, భాషా పండిట్లు 611, వ్యాయామ ఉపాధ్యా యులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్ 2,575 పోస్టులను ఖాళీలుగా చూపారు. గతేడాది ఆగస్టు వరకు ఆ పోస్టులు లెక్కతేలాయి. టెట్ ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు కల్పించా లనే నిబంధన దృష్ట్యా ఇప్పటికే ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం సర్వీసు లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వడం ద్వారా మరో 9 వేల వరకు ఖాళీలు తేలే వీలుంది. వీటన్నిటినీ డీఎస్సీలో చేర్చాలని అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నుంచి ఉపాధ్యాయుల పదవీ విరమణలో ఖాళీ అయ్యే పోస్టులనూ కలపాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 వేల నుంచి 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయా ల్సి ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. డీఎస్సీ నిర్వహణకు అవసర మైన కసరత్తు వారం నుంచి 15 రోజుల్లో పూర్తిచేసి సీఎంకు నివేదించాలని విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. నివేదిక అందిన తర్వాత మరోసారి ముఖ్యమంత్రితో సమావేశమయ్యాక డీఎస్సీ నిర్వహణ తేదీలపై స్పష్టత వచ్చే వీలుంది. ముందుగా ఉపాధ్యాయ పదోన్నతుల కోసం టెట్‌ని విధిగా నిర్వహించాల్సి ఉంటుంది. టెట్ నిర్వహణలో జాప్యం ఉంటే పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ముందే గుర్తించి, వాటినీ కలిపి డీఎస్సీ నిర్వహించే అవకాశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్ లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఉపాధ్యాయ ఖాళీల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులకు, డీఎస్సీకి ముడిపెడితే నియామ కాలు మరింత ఆలస్యంకావచ్చు. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకో వాల్సి ఉంది. గత సెప్టెంబరులో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు 1.72 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి వారి సంఖ్య మరింత పెరిగే వీలుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని గత జులైలో మంత్రివర్గ ఉపసం ఘానికి విద్యాశాఖ ఆయా గణాంకాలు సమర్పించింది. అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో 4,281 పోస్టులకు కోత పడినట్లయింది. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1,22,386 కాగా.. ప్రస్తుతం 1,03,343 మంది పనిచేస్తున్నారు. అంటే 19,043 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్‌లో 70 శాతం, హెడ్‌మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాల్సి ఉంటుంది. గత నోటిఫికేషన్ సమయంలోనే పదోన్నతుల ద్వారా 1947 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 2162 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, మరో 5,870 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు కలిపి మొత్తం 9,979 భర్తీ చేస్తామని సర్కారు స్పష్టంచేసింది. నోటిఫికేషన్ పోస్టులతో వీటిని కలిపినా మొత్తం 15,068 అవుతాయి. అంటే 3,975 ఖాళీలకు గండిపడింది. విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వడం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

# అయోధ్యలో బాలరాముడి విగ్రహం

- నీలవర్ణ విగ్రహాన్ని ఎంపికచేసిన కమిటీ

**అయోధ్య, జనవరి1(శ్రీచక్ర) :**

అయోధ్యలో బాలరాముని విగ్రహాన్ని ఎంపిక చేశారు. మూడు విగ్రహాల్లో 51 అంగుళాలు ఉన్న రాముని శ్యామవర్ణ విగ్రహాన్ని ఆలయ కమిటీ ఎంపికచేసింది. ఎంపిక చేసిన ఈ విగ్రహాన్ని అరుణ్ యోగిరాజ్, కే.ఎల్ భట్‌లు తయారు చేశారు. అయోధ్య రామ మందిరంలో ప్రతిష్టించే రాముని విగ్రహాన్ని ఎంపిక చేయడానికి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర సమావేశంలో ఓటింగ్ జరిగింది. ప్రత్యేక శిల్పులు రూపొందించిన మూడు నమూనాల్లో ఒక విగ్రహాన్ని ఎంపిక చేశారు.ఇందులో బాలరాముని శ్యామవర్ణ విగ్రహం ఎక్కువ ఓట్లు పొందిన అత్యుత్తమ విగ్రహంగా నిలిచింది. ఈ విగ్రహాన్నే గర్భగుడిలో ప్రతిష్టించనున్నారు. ఓటింగ్‌లో బాలరాముని మూడు విగ్రహాలను సమర్పించారు. ఇందుకు 51 అంగుళాలు ఉన్న ఐదేళ్ల రాముని విగ్రహాలను శిల్పులు రూపొందించినట్లు ట్రస్ట్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. బాల రాముని దైవత్వం కళ్లకు కట్టినట్లు కనిపించే విగ్రహాన్ని ఎంపిక చేస్తామని ఆయన ఇప్పటికే చెప్పారు. ఏడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవం జనవరి 16న ప్రాయశ్చిత్త కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. ఈ వేడుకలో బాలరాముని విగ్రహం ఊరేగింపు ఉంటుంది. ఆచార స్నానాలు, పూజలు, అగ్ని ఆచారాలు వరుసగా ఉంటాయి. జనవరి 22న, ఉదయం పూజ తరువాత మధ్యాహ్నం పవిత్రమైన మృగశిర నక్షత్రాన బాల రాముడు మందిరంలో కొలువు దీరనున్నాడు.

# కొత్త సంవత్సరంలో రాజకీయ సవాళ్లు

- సొంత చెల్లి నుంచే ఇక జగన్‌కు ఎదురుదాడి
- 175 సీట్లు సాధించడం అంత సులువేనా

**విజయవాడ, జనవరి 1 (శ్రీచక్ర) :**

2024 తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలకు పెద్ద పరీక్ష పెట్టబోతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇది మరింత టెన్షన్ పెట్టనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు ఓ పరీక్షగా చెప్పవచ్చు.కొత్త ఆశలతో మరింత మంచి జరగాలన్న ఆకాంక్షతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలకు కొత్త ఎలా ఉండబోతోందుందనే చర్చ సాగుతోంది. ఈ సంవత్సరం ఎన్నో విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోట్ల మంది ఆశిస్తున్నారు. సామాన్యులకు ఎన్ని ఆశలు ఆశయాలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలకు మాత్రం 2024 మరిచిపోలేని సంవత్సరంగా మిగిలి పోనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారుతున్నాయి. అందుకే వ్యూహా ప్రతివ్యూహాలతో ఇప్పటికే రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీకి 2024 ఎన్నికలు సవాల్‌గా మారనున్నాయి.అన్నింటి కంటే ఇంకో పెద్ద సమస్య జగన్‌ను వెంటాడనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఏపీ పీసీసీ చీఫ్ అయితే మాత్రం జగన్ మరింత ఇరకాటంలో పడతారని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతానికి ఇది ప్రచారమే అయినా ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రాబోతోంది. సొంత సోదరి ప్రత్యర్థి పార్టీలో ఉంటూ విమర్శలు చేస్తుంటే జగన్ ఎలాంటి వ్యూహాన్ని అమలు చేస్తారనే ఆసక్తి అందరిలో ఉంది. వై నాట్ 175 అంటూ నినాదం ఇచ్చిన జగన్ ఈ ఎన్నికల్లో గట్టెక్కేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉంటూ సంక్షేమ జపం చేస్తున్న ఆ పార్టీ రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించాలని చూస్తోంది. 2023లోనే ఎన్నికల వ్యూహాన్ని అమలు చేసిన జగన్... దాన్ని మరింత స్పీడ్‌గా తీసుకెళ్లనున్నారు. కొత్త సంవత్సరవేళ మూడువేల రూపాయల పింఛన్ ఇస్తున్నారు. మాట తప్పడం లేదని.. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం... ఇంతకంటే సంక్షేమ పాలన ఎవరు ఇస్తారంటూ ప్రచారం చేపట్టింది. 2019 ఎన్నికల్లో 151 సీట్లలో విజయం సాధించిన వైఎస్ఆర్‌సీపీ ఈసారి 175కి 175 సీట్లలో విజయం సాధించి దేశ చరిత్రలోనే కొత్త చరిత్రను రాయాలని ఎ÷-లాన్స్ వేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న బలాబలాలను ఎప్పటికప్పుడు సర్వేల రూపంలో తెప్పించుకుంటున్న జగన్.. అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించారు. ప్రజల్లో వ్యతిరేకత ఉన్న వారిని మొహమాటం లేకుండా తప్పిస్తున్నారు. సీటు ఇవ్వలేమని చెప్పేస్తున్నారు. అధికారంలోకి వస్తే వేరే పదవులు ఇస్తామంటూ బుజ్జగిస్తున్నారు. ప్రస్తుతానికి గుంటూరు జిల్లాలో 11 మందిని మార్చి మొదటి విడత సంస్కరణకు శ్రీకారం చుట్టారు జగన్. ఇప్పుడు మరికొన్ని జిల్లాలపైవిస్తృతంగా కసరత్తు చేస్తున్నారు. 11 సీట్ల మార్పుతో వచ్చిన అసంతృప్తిని ఇంత వరకు పార్టీ పరిష్కరించలేదు. ఇప్పుడు మరికొందర్ని మార్చే స్తున్నారంటూ వస్తున్న ప్రచారంతో రోజురోజుకు అసంతృప్తులు పెరిగిపోతున్నారు. ఇదిపార్టీకి పెద్ద తల నొప్పిగా మారుతోంది. దీన్ని ఎలా ఎదుర్కొని అభ్యర్థులను గెలిపించుకుంటుందో పార్టీకి పెద్ద సవాల్. సంక్షేమమే ప్రధాన అజెండా అంటూ పాలిస్తున్న వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని అభివృద్ధి సంగతి, ఉద్యోగాలు, పరిశ్రమలు ఎక్కడా అంటూ ప్రతిపక్షం ప్రశ్నిస్తోంది. ఒకటో తేదీకి జీతాలు వేయండి మహాప్రభో అంటూ ప్రభుత్వ ఉద్యోగులు వేడుకుంటున్నారు. కొన్ని నెలల నుంచి జీతాలు రావడం లేదని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఇతర ఉద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. రోడ్లు సరిగా లేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల టైంలో సమస్యలన్నీ చుట్టుముడుతున్నాయి. వీటిని పరిష్కరించుకొని ఎన్నికల నాటికి క్లియర్ చేసుకొని వెళ్లడం జగన్ ముందున్న మరో సవాల్. కూటమితో అతి పెద్ద సవాల్ కూడా ఎదుర్కుంటున్నారు జగన్. టీడీపీ జనసేన కూటమిగా ఏర్పడిన తర్వాత ఏపీలో రాజకీయం మరింత హాట్‌హాట్‌గా మారింది. ఈ రెండు పార్టీలు ఉమ్మడిగా ప్రజల ముందుకు వెళ్తున్నాయి. మొన్న వైజాగ్‌లో బహిరంగ సభ తప్ప వేరే కార్యక్రమం చేయలేదు. ఈ వారం నుంచి చంద్రబాబు, లోకేష్, పవన్ వేరువేరుగా ప్రజల్లోకి వెళ్లనున్నారు. ఉమ్మడి సమావేశాలు కూడా ఏర్పాటు చేయబోతున్నారు. అక్కడి నుంచి వచ్చే ప్రశ్నలు, రాజకీయ ఎత్తుగడలను ఎదుర్కొని ఎన్నికల వ్యూహాన్ని ఛేదించగలగడం అంత ఈజీకాదు.

# 21వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

హామీలు నెరవేర్చాలని కోరుతూ పలు రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేసారు. పలు జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య వాగ్వివాదం నెలకొంది. కొన్ని చోట్ల అరెస్టులు కూడా జరిగాయి. విజయవాడలో ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీ లు మ్యూజికల్ చైర్స్ ఆడి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు నూతన సంవత్సరం అని చూడకుండా అంగన్వాడిలు సమ్మె శిబిరానికి చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు ఎఐటియుసి నాయకులు మాట్లాడారు. రెండు రోజులలో ప్రభుత్వం అంగన్వాడి సమస్యలపై స్పందించకుంటే కలెక్టరేట్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గత 20 రోజులుగా అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలు రోడ్లపై సమ్మెలు చేస్తుంటే కళ్ళులేని కబోది లాగా చెవులు లేని చెవిటివాడి లాగా నోరు ఉండి మాట్లాడలేని మూగవాడిలాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల వైపు చూసి ఈ నూతన సంవత్సరంలో సరైన నిర్ణయం తీసుకుని అంగన్వాడీల సమస్యపై స్పందిస్తే భవిష్యత్తు ఉంటుందని లేదంటే రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలు చేసే పోరాటాలకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 మంది అంగన్వాడీలు క్రిస్టమస్ పండగ నూతన సంవత్సర వేడుకలు చేసుకోకుండా ఇంట్లో కుటుంబాలను వదులుకొని పిల్లలను భర్తలను వదులుకొని రోడ్లపై అనేక రూపాలలో ఆందోళన చేస్తూ ప్రభుత్వం నిర్బంధకాండను గత 20 రోజులుగా ఎదుర్కొంటూ ఉద్యమం సాగిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటం ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అనేక రూపాలలో తమ మద్దతును తెలియజేస్తున్న కార్మిక సంఘాలు పార్టీలు ఉద్యోగ సంఘాలు లాయర్స్ అసోసియేషన్ లు ముందుకు వచ్చి అంగన్వాడీల సమ్మె కు మద్దతు తెలుపుతున్నారు. అధికార పార్టీ శాసనసభ్యులు గాని పార్లమెంటు సభ్యులు గాని స్థానిక కార్పొరేటర్లు గాని మహిళల గోడు పట్టడం లేదా వినిపించడం లేదా అని వారు ప్రశ్నించారు కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని అంగన్వాడీలు న్యాయం గా కోరుతున్న కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని గ్రాడ్యుటి 5 లక్షల ఇవ్వాలని టిఎ డిఏ బకాయి బిల్లులు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాయకులు తెలిపారు.

# రోడ్డున పడిన మా బతుకులు





**సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు**

**తిరుపతి, జనవరి 1 (శ్రీచక్ర) :**

ఈరోజు 13వ రోజు దీక్షలో భాగంగా గౌరవ శాసనసభ సభ్యులు చంద్రగిరి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని కలవడం జరిగింది ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతి పత్రం సమర్పించడం జరిగింది మేము గత 18 సంవత్సరాల నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాము ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రికి మీ ద్వారా తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం మరియు విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది దీనిలో ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

**శిక్ష మరియు ఐక్య కార్యాచరణ సమితి తిరుపతి జిల్లా..**

ఈరోజు 12 రోజులు పూర్తి చేసుకొని 13వ రోజు సమ్మె కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ గౌరవ శాసనసభ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారిని కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలను మరియు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా తెలియజేయడం జరిగింది వారు స్పందించి మా తండ్రి గారితో మాట్లాడి ముఖ్యమంత్రి గారికి తెలియజేసి తన్ న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది.

# అజహ్ మసూద్‌పై బాంబుదాడి?

**లాహోర్, జనవరి1(శ్రీచక్ర) :**

వరల్డ్ మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది మసూద్ అజహార్(55) మృతి చెందాడని ప్రచారం సాగుతోంది. ఉదయం గుర్తు తెలియని దుండగులు జరిపిన బాంబు దాడిలో మసూద్ చనిపోయినట్లు సమాచారం. 1999లో కాందహార్ విమాన హైజాక్ జరిగింది ఇతని విడుదల కోసమే. భారత పార్లమెంట్‌పై 2001లో జరిగిన దాడితో పాటు 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019 పుల్వామా దాడులకు కారణమైన జేషే మహమ్మద్ సంస్థను స్థాపించింది అజహారే. మహమద్ మసూద్ అజహార్ అల్వీ.. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ స్థాపకుడు. సోమవారం ఉదయం భవల్‌పూర్ మసీదు నుంచి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బాంబు విసిరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మసూద్ అజహార్ మృతిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు పాక్‌లో గత కొంతకాలంగా ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థల నేతలు మిస్టరీ పరిస్థితుల్లో మృతి చెందుతున్న సంగతీ తెలిసిందే. పాక్ పంజాబ్ రాష్ట్రంలో ఓ విద్యావంతుల కుటుంబంలో పుట్టిన అజహార్.. కశ్మీర్ స్వేచ్ఛ పేరిట ఉగ్ర కార్యకలాపాలకు దిగాడు.బ్రిటన్‌కు జిహాదీని పరిచయం చేసింది ఇతనే. భారత్ ఇతన్ని అరెస్ట్ చేస్తే.. ఇతని విడుదల డిమాండ్‌తో ఏకంగా విమానం హైజాక్ చేశారు. కాందహార్ హైజాక్ ఘటనగా భారత్‌కు ఒక మాయని మచ్చగా మిగిలిపోయింది. జైల్లో ఉన్నప్పుడు అమెరికా దర్యాప్తు సంస్థలు.. ఇంటర్‌పోల్ సైతం ఇతన్ని గతంలో ప్రశ్నించాయి. 2019, మే 1వ తేదీన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇతన్ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. 1994లో అజహార్ ఫేక్ ఐడీ మీద శ్రీనగర్‌కు చేరుకున్నాడు. అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొట్టే యత్నం చేయాలనుకున్నాడు. అయితే భారత భద్రత బలగాలు ఫిబ్రవరిలో అనంతనాగ్ జిల్లా ఖానాబల్ దగ్గర అజహార్‌ను అరెస్ట్ చేశాయి. అప్పటి నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు అతన్ని బయటకు రప్పించే ప్రయత్నాలు చేస్తూ వచ్చాయి. చివరకు.. 1999 డిసెంబర్‌లో మసూద్ అజహార్ సానుభూతి పరులు ఇండియన్‌ఎయిర్‌లైన్స్ విమానం 814ను హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. ఆ సమయంలో కాందహార్ పాక్ ఐఎస్ఐ మద్దతుతో తాలిబన్ల ఆధీనంలో ఉండేది. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారానికి అజహార్ సోదరుడు అబ్దుల్ రౌఫ్ అజహార్ నేతృత్వం వహించాడు. విమాన ప్రయాణికుల విడుదల కోసం జరిపిన దౌత్య పరమైన చర్చలు విఫలం కావడంతో.. అప్పటి భారత ప్రభుత్వం అజహార్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. కోట్ భల్వాల్ జైలు నంచి అప్పటి పోలీస్ అధికారి శేష్ పాల్ వైద్ నేతృత్వంలో అజహార్ అప్పగింత జరిగింది. ఆ తర్వాత ఐఎస్ఐ సంరక్షణలోనే చాలా కాలం అజహార్ పాక్ అంతటా స్వేచ్ఛగా తిరుగుతూ బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించాడు. అయితే పాక్ మాత్రం అజహార్ తమ దగ్గర లేడంటూ బుకాయిస్తూ వచ్చింది. 1999 డిసెంబర్ 24న సుమారు 180 మంది ప్యాసింజర్లు, 11 మంది బృందంతో వెళ్తున్న ఎఐ-814 విమానాన్ని .. ఐదుగురు ఉగ్రవాదులు దారి మళ్లించి హైజాక్ చేశారు. అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా కాందహార్‌కు చేర్చారు. అక్కడ ఆ విమానం తాలిబన్ల నియంత్రణలోకి వెళ్లింది. ఈ హైజాక్ వ్యవహారంలో.. 25 ఏళ్ల భారత ప్రయాణికుడు రూపిన్ కట్యాల్‌ను పొట్టనబెట్టుకున్నారు హైజాకర్లు. చివరికి డిసెంబర్ 31న.. కరడుగట్టిన ఉగ్రవాది అజహార్‌ను భారత్ విడుదల చేయడంతో.. మిగతా ప్రయాణికులను అప్పగించారు.

# నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం





- **జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది**

**కర్నూలు, జనవరి 1(శ్రీచక్ర) :**

2024 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పని చేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని.... సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.జి. సృజన, జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది జిల్లా కలెక్టర్ డా.జి.సృజన గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి, ప్రజలు మెచ్చే రీతిలో సమిష్టిగా నూతనోత్తేజంతో పనిచేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య గారిని కలిసి రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాతవి గతియించెను - ఇదిగో కొత్త వాయెను





**పెద్దకడబూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

2023 సంవత్సరంలో పాతవి గతియించెనని, 2024 వ సంవత్సరంలో కొత్త వాయెనని, ప్రతి ఒక్కరూ పాత రోత జీవితాన్ని విడచి, సత్ప్రవర్తన కలిగిన కొత్త జీవితం ప్రారంభించాలని సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవరావు నూతన సంవత్సర సందేశమిచ్చారు. సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దకడబూరులోని సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవరావు మాట్లాడుతూ లోక కల్యాణం నిమిత్తం క్రీస్తు మనుష్య కుమారునిగా కన్యక మరియ గర్భమున అవతరించారని వివరించారు. మానవాళి మనుగడకు ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్ల మానుకొని ఏసుక్రీస్తు గుణాలను అలవరచుకోవాలని కోరారు.

**క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం..**

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం 2024 నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా పెద్దకడబూరులో సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో వారు పాల్గొని, క్రైస్తవ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయా చర్చిలలో పాస్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి క్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివరామిరెడ్డి, విజేయేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, ప్రసాద్, ఆయా చర్చిల సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ముద్ద మందారాలు - పుస్తకావిష్కరణ



**పెద్దకడబూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు, తెలుగు బంధువు గద్వాల సోమన్న రచించిన 46వ పుస్తకం "ముద్ద మందారాలు" బాలగేయ సంపుటి పద్మ శ్రీ కొలకలూరి ఇనాక్, ఏ. యల్. కృష్ణారెడ్డి, ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ నందు సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని కళాపోషకులు, విశ్రాంత ఫారెస్ట్ అధికారి ఏ. యల్. కృష్ణారెడ్డికి అంకితమివ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో వోలెటి పార్వతీశం, యాంకర్ స్వప్న, డాక్టర్ మహ్మద్ రఫీ, బిక్కి కృష్ణ, రాజా వాసిరెడ్డి, మల్లీశ్వరి, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కవులు, ఉపాధ్యాయులు, కళాకారులు, విద్య విద్యార్థులు పాల్గొన్నారు. పుస్తక రచయిత గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న పాతకోట బలరామిరెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక దొరసాని పల్లె లోని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గృహంనందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, అల్పాహారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు అశేష సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆవుల శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**



ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం శ్రీరాముల పేట లోని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కార్యాలయం నందు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కు మడూరు గ్రామం కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ ప్రముఖ వ్యాపారవేత్త ఆవుల శ్రీనివాసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు బుకే అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు అలాగే ఆయనకు ముందస్తు జన్మదిన వేడుకలు తెలియజేశారు.

## యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డికి అభిమానుల నూతన సంవత్సర వేడుకల వెలువలు

**ప్రొద్దుటూరు, జనవరి1 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు నియోజకవర్గ యువనేత సేవా తత్పరుడు భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి తన అభిమానుల మధ్య సోమవారం తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి పై ఉన్న తమ అభిమానాన్ని చాటుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కొత్త సంవత్సరం భూమిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి జీవితంలో వెలుగులు నింపాలని ఆయన ప్రజా సేవ చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని వారు ఆకాంక్షించారు తనపై అభిమానాన్ని చాటుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి సూర్య సైన్యం పాల్గొన్నారు.




## కొత్త సంవత్సరంలో కర్నూలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్
- టిడిపిలో చేరిన 49వ వార్డు యువకులు



**కర్నూలు, జనవరి1(శ్రీచక్ర) :**

2024 నూతన సంవత్సరంలో కర్నూలు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కర్నూలులోని అన్ని వార్డుల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి టి.జి భరత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, నేతలు టి.జి భరత్‌ను కలిశారు. వివిధ కుల సంఘాలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను టి.జి భరత్ అందరికీ అందజేశారు. అనంతరం నగరంలోని 49వ వార్డులోని ప్రకాశ్ నగర్, ఎన్.ఆర్ పేట ప్రాంతాలకు చెందిన యువకులు టిడిపి నేత విక్రమ్ సింగ్ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సాయి కుమార్, వినోద్, అబ్దుల్లా, యుగెందర్, మోహన్, రసూల్, సాదిక్, అరున్, తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలతో కిటకిటలాడిన పార్టీ నేతల ఇళ్లు



**పెద్దకడబూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

2024 నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సోమవారం పెద్దకడబూరులోని వైసీపీ, టీడీపీ నేతల ఇళ్లు ఆయా పార్టీల కార్యకర్తలతో కిటకిటలాడాయి. ఎమ్మిగనూరులోని వైసీపీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, పెద్దకడబూరులోని ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, చిన్నకడబూరులోని జెడ్పీటీసీ రాజేశ్వరి ఇళ్లకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆయా పార్టీల కార్యకర్తలు వందలాది మంది పూలమాలలతో తరలి వచ్చి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పెద్దకడబూరులోని ఎంపీడీఓ ప్రభాకర్, ఆఫీసు సిబ్బంది, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఆఫీసు సిబ్బంది, ఏఓ వరప్రసాద్, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలను పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరమంతా శుభాలు కలగాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం



- **మణికంఠ అయ్యప్ప స్వామి భక్తి బృందం**

**కర్నూలు, జనవరి 1(శ్రీచక్ర):**

కర్నూల్ నగరంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించినట్లు గురు స్వామి రమేష్ వెల్లడించారు. కర్నూల్ నగరంలోని అబ్దుల్లా ఖాన్ ఏస్టేట్ భాస్కర్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ అయ్యప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో నేడు సోమవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం గత పది సంవత్సరాలుగా నిరంతరాయంగ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయ్యప్ప స్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసి సాయంత్రకాలం అభిషేకం, ,కలశపూజ పూలంగి సేవ, పల్లకి సేవ, మహాపడి పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామికి మహా పడిపూజ నిర్వహించి అయ్యప్ప స్వాములకు అయ్యప్ప విశిష్టత గురించి తెలియజేశారు. స్వామివారికి ప్రత్యేకంగా అలంకరణ నిర్వహించి పూజలు చేశారు. పూజానంతరం ఉచిత అల్పాహారాన్ని ఏర్పాటుచేశారు ఈ కార్యక్రమంలో గురు స్వామి పూజారి బాలస్వామి, గురుస్వామిలు వై. సుధాకర్ రెడ్డి, నరసింహారావు, జయశంకర్, హరినారాయణ,శేషయ్య, గోపాల్, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజికుంట శివారెడ్డికి ఆచారి కాలనీ ప్రజలు నూతన సంవత్సర అభినందన వెల్లువ

**ప్రొద్దుటూరు, జనవరి1(శ్రీచక్ర) :**

వైసిపి నాయకులు గంజికుంట శివారెడ్డికి ఆచార్య కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు యువకులు మరియు ఆచార్య కాలనీ ప్రజలు ఎంతో ఉత్సాహభరితంగా డీజే మరియు నృత్యాలతో అంగరంగ వైభవంగా ఆచారి కాలనీ పురవీధుల్లో నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు 2024 ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఎంతో ఉత్సాహంతో ఈ వేడుకలు జరుపుకున్నారు అనంతరం వైసిపి యువ నాయకులు గంజికుంట శివారెడ్డి ఇంటి వద్దకు ఆచారి కాలనీ ప్రజలు యువకులు చేరుకొని ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమను రాగాలు చూపిస్తున్న శ్రీనివాసపురం ఆచారి కాలనీ ప్రజలు ఇంతమంది తమ ఇంటి వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు తనకు ఎంతగానో సంతోషాన్నిచ్చిందని తనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మీ మేలు ఈ జన్మలో నేను మరువలేనిదని నాపై ఇంత ప్రేమానురాగం



చూపుతున్న మీ ప్రేమకు నేను ఎప్పుడు కట్టుబడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఎల్లప్పుడు నేను అందుబాటులో ఉంటానని మీరు కూడా నాకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచారి కాలనీ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజల జీవితాలు ముక్తి మార్గములోనడవాలి



**కడప సిటీ, జనవరి 1 (శ్రీచక్ర) :**

ప్రజల జీవితాలు ముక్తిమార్గంలో నడవటానికి దైవాభక్తి చాలా దోహద పడుతుందని ఇమ్మానియేల్ ప్రార్థన మందిరం పాస్టర్ బండి ఏసన్న తెలిపారు. సోమవారం కడప నగరందండోరా కాలనీలో నూతన సంవత్సరం శుభ సందర్భంగా ప్రార్థన ఏర్పాటు చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేక్ కట్ సెసి వాక్యం ఉపదేశం సె స్తూ ఆ సంఘములో ఉన్న విశ్వాసులు ను ఉద్దే సించి మాట్లాడుతూ మనము కట్ సేసిన కే కు తింటుండుగా ఎంత మధురంగా ఉంటుందో మన జీవితాలు కూడా అంతే మధురముగా ఉండాలని అన్నారు.మరియు దేశం మీద జీవించేటటువంటి మానవాళి జీవితాలు కూడా అంతే మధురంగా ఉండాలని తెలిపారు. మన పాలకుల జీవితాలు మరియు వారి కుటుంబ సభ్యుల జీవితాలు కూడా అంతే మధురంగా ఉండాలని ఈ సంవత్సరం మొత్తం ప్రతి ఒక్క జీవితం ఆ ఆయురారోగ్యాలతో సుఖసంపదలతో వర్ధిల్లాలని ఆయన దేవుని ప్రార్థించారు.ఆ యొక్క ఏసు ప్రభువుని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గారి కుటుంబ సభ్యులు మరియు ఆ సంఘ విశ్వాసులు అందరూ పాల్గొని నూతన సంవత్సర పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## వైద్యునికి శుభాకాంక్షలు తెలిపిన రాజేష్ క్లినికల్ ల్యాబ్ సిబ్బంది

**కడప సిటీ, జనవరి 1 (శ్రీచక్ర) :**



ప్రముఖ వైద్యులు మెండు రవికి నూతన సంవత్సర శుభాకాంక్షలు లేబరేటరీ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు రాజేష్ క్లినికల్ లేబరేటరీ సిబ్బంది తెలిపారు. రాజేష్ లేబరేటరీ యజమాని ఐ రాజేష్ నూతన సంవత్సర సందర్భంగా వారి యొక్క శ్రేయోభిలాషులకు మరియు డాక్టర్స్ కు వారి సిబ్బందితో కలిసి కేకులు పంచి పెట్టినారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, మా ల్యాబ్ నందు అన్ని పరీక్షలు మెరుగైనటువంటి ఇన్స్ట్రుమెంట్స్, తోటి, అనుభవిజ్ఞులైన టెక్నీషియన్ల తోటి, నిర్వర్తించబడును. అని చెప్పినారు.

## నూతన సంవత్సర వేడుకలు



**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

స్థానిక శ్రీరాములపేట లోని ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు వైసిపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు నాపై ఇంతటి ప్రేమానురాగం చూపుతున్న ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటాను అని మీకు ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటానని మీకు ఏ కష్టం వచ్చినా తమ వద్దకు వస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలిపారు వైసీపీ నాయకులు ప్రముఖులు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బంగారు నాగయ్య

**కడప, జనవరి 1 (శ్రీచక్ర) :**



కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో గడపాలని ఆయన తెలిపారు. ప్రజలందరూ కలిసి మెలిసి సంతోషంగా జీవించాలని ఆయన అన్నారు. కొత్త సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైసిపి పార్టీ మళ్లీ అధికారం చేపట్టబోతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు స్నేహభావంతో కలిసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంస్కృతి వారసత్వ రక్షణే ధ్యేయంగా అభినందన సభలో వక్తలు

### నంది అవార్డు గ్రహీతలకు సత్కారం



**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

తమ సంస్థలు ఉమ్మడిగా సేవా సంస్కృతి వారసత్వ సంపదలను రక్షించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయని, అందులో భాగంగా జిల్లాకు నంది అవార్డులు సాధించి పెట్టిన కళాకారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పలువురు కళాభిమానులైన వక్తలు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి నంది నాటక పోటీల్లో జిల్లాకు చెందిన వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాటక దర్శకులు పల్లేటి లక్ష్మీకులశేఖర్‌లను సోమవారం ఘనంగా సత్కరించారు. ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజు ఆధ్వర్యంలో ఉమ్మడిగా సోమవారం స్థానిక మానస ఇన్ సమావేశ మందిరంలో అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ పర్యాటకపరంగా గండికోటలో అంతర్జాతీయ ఒబెరాయ్ హెూటల్ ఏర్పాటుకు రంగం సిద్ధం కావడం, ఇంటాక్ కార్యక్రమంలో భాగంగా పాతకలెక్టరేట్‌కు మరమ్మత్తులు, లయన్స్ క్లబ్ పరంగా వంద దాటిన సేవా కార్యక్రమాలు తమకు గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. ఇటీవల వారసత్వ కళల రక్షణ కోసం సీనియర్ నాటక సంస్థ సవేరా నిర్వహణ బాధ్యతను కూడా తీసుకున్నామని, ప్రారంభ దశలోనే తమ సభ్యులకు రెండు నంది అవార్డులు రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. జిల్లాతోపాటు తమ సంస్థలు నూతన సంవత్సరంలో అభివృద్ధి పథంలో నడుస్తాయని, మరింత పేరు తెచ్చుకునేందుకు కృషి చేస్తామన్నారు. అవార్డు గ్రహీతల్లో ఒకరైన మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నంది అవార్డు కంటే వైఎస్సార్ పేరిట జిల్లా రచయిత సంఘాన్ని ఏర్పాటు చేసి మూడు నెలల్లోనే మహాసభలను విజయవంతంగా నిర్వహించడం మరువలేని జ్ఞాపకంగా నిలుస్తుందన్నారు. పల్లేటి లక్ష్మీకులశేఖర్ మాట్లాడుతూ నాటక రంగం తనకు తల్లిలాంటిదని, తన ఉన్నతికి కారణమైన సవేరా సంస్థను మరిచి పోలేమని, చిన్నపరెడ్డి పర్యవేక్షణలో వంద నందులు సాధించగలమన్న విశ్వాసం ఉందన్నారు. డాక్టర్ పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ సవేరా లాంటి సంస్థ నిర్వహణ బాధ్యత తీసుకోవడం జిల్లా నాటక రంగానికి ఆయువు పోసినట్లైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, ఇంటాక్ పూర్వ కన్వీనర్ ఎలియాస్‌రెడ్డి, డాక్టర్ తవ్వా వెంకటయ్య, రెడ్డిశేఖర్‌రెడ్డి, కొండూరు జనార్దన రాజు కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలతోపాటు రెడ్డి శేఖర్‌రెడ్డిని కూడా సత్కరించారు. కార్యక్రమంలో బాలగొండ గంగాధర్, గునిశెట్టి శ్రీనివాసులు, పద్మప్రియ చంద్రారెడ్డి, కొండారెడ్డి, రాఘవేంద్రవర్మ, రమణారెడ్డి, భారవి తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ బీసీ నాయకులు షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఉదయం నుంచి ఆయన స్వగృహంలో అభిమానులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలు,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఆయన తో పాటు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ బైనకు శుభాకాంక్షలు తెలిపిన సుబ్బు



**కడప, జనవరి 1 (శ్రీచక్ర) :**

ప్రముఖ శ్రీ శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బయన శ్రీనివాసరావు కు ఆరోగ్యశ్రీ డిపార్ట్మెంట్ ఇన్చార్జి సుబ్బు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారము నాగరాజు పేట శ్రీ శ్రీనివాసా హాస్పిటల్ లో సిబ్బంది వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి ప్రజలందరూ కలిసి మెలిసి సంతోషంగా జీవించాలని ఆయన పేర్కొన్నారు. విది నిర్వహణలో ప్రతి ఒక్కరు స్నేహభావంతో కలిసి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ డాక్టర్ కల్లూరు ప్రదీప్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు

**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**



ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం ప్రముఖ డాక్టర్ ప్రదీప్ రెడ్డికి ఆయన అభిమానులు పంజగల్లా వెంకటరమణ, బంగి శివప్రసాద్,లు కలసి డాక్టర్ ప్రదీప్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఇంతటి అభిమానం చూపిన తమరికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పుత్తా



**కడప, జనవరి 1 (శ్రీచక్ర) :**

నూతన సంవత్సర సందర్భంగా కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి పలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనిఆయన అన్నారు. కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికి దేవుడు సహాయసహారాలు అందిస్తూ ఆయు ఆరోగ్యాలతో గడపాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి మంచి జరిగి ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు దేవుడు చల్లగా చూడాలని తెలిపారు. శ్రీశైలం, మహానంది, పెంచలకోన, తదితర ప్రాంతాల ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరకుమార్ రెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను

**చింతూరు, జనవరి1(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ఏజెన్సీ చట్టాలకు లోబడి లేదని ఈ చట్టం అమలు వలన ఏజెన్సీ లోని భూములు గిరిజనేతరులకు వశం అవుతాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా.శ్రీను అన్నారు.ఈ చట్టంలో మార్పులు చేసి ఏజెన్సీ చట్టాలకు లోబడి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ న్యూ ఢిల్లీ వారికి పిర్యాదు చేసినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మీడియాకు తెలియజేసారు.భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ ప్రాంతం అనేది పూర్తిగా ఆదివాసీ రక్షిత భూభాగము అని ఇక్కడ సాధారణ చట్టాలు అన్ని ఆదివాసీ చట్టాలకు లోబడి ఉండాలని ఆయన తెలిపారు.చట్టాలు రూపొందించే ముందు ఆదివాసీ చట్టాలను ఏ మాత్రం పట్టించుకోకుండా చట్టాలు తీసుకొస్తే ఆదివాసీ మనుగడకే ప్రమాదం అన్నారు.ఈ విషయం పై ఆదివాసీ ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు ముందు చూపు లేకుండా గుడ్డిగా ఆమోదించడం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ ని కలిసి చట్టంలో మార్పులు తీసుకొచ్చేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని లేకుంటే ఆదివాసీలంతా ఏకమై ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వము కూడా మొండి వైఖరితో ముందుకు వెళ్లకుండా ఆదివాసీల గోడును కూడా పట్టించుకుంటే మంచిదని హితవు పలికారు.లేకుంటే వచ్చేఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఆదివాసీలు ఓట్లు వేయారు అని హెచ్చరించారు.1/70 చట్టం అమలులో ఉన్నా నేడు అన్ని ఏజెన్సీ మండల కేంద్రాలు గిరిజనేతరులకు వ్యాపార సముదాయాలుగా మారాయని ఆరోపించారు.చట్టాని అమలు చేయాల్సిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్‌టీఆర్, ఐటీడీఏ) ప్రాజెక్ట్ అధికారి చోద్యం చూస్తున్నారు అని విమర్శించారు.రానున్న ఈ చట్టం ద్వారా ధనబలం,రాజకీయ బలం ఉన్న వాళ్లకు భూములను అధికారులు రిజిస్టర్ చేసిన అడిగే నాధుదే ఉండరు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ చట్టంలో మార్పులు తెచ్చే వరకు అమలు చేయొద్దు అని,జీవో 512 ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కుంజా.శ్రీను డిమాండ్ చేశారు.



# సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వాన్ని తుడిచేయడం ఖాయం



**వీరవాసరం, జనవరి1(శ్రీచక్ర) :**

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని తుడిచి వేయడం ఖాయమని అంగన్వాడీలు నినదించారు. చీపురు పట్టి రోడ్లు ఊడుస్తూ నిరసన తెలియజేశారు. సోమవారం వీరవాసరంలో అంగన్వాడీల సమ్మె 21వ రోజుకు చేరిన నేపథ్యంలో అంగన్వాడీల నిరసన తీవ్రతరం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ ఆశ్రయ మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా మీదకు తెచ్చుకుంటుందని, మొండితనం వీడి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడీలతో పట్టుదలకు పోయి చేయగలిగిన పని కూడా చేయలేకపోతే గుణపాఠం తప్పదని అన్నారు. పరిపాలనలో ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ పనిలోనే ఈ తేడా ఉందని అన్నారు. కష్టపడి పనిచేస్తున్న వారిని పట్టించుకోకుండా, వారి సమస్యలు వినకుండా ప్రభుత్వం ముందుకు నడవలేదు అని అన్నారు. అంగన్వాడీలు కానీ, పారిశుద్ధ్య కార్మికులు కానీ ప్రజలలో ఉండి పని చేసే వారని వారిని పట్టించుకోకపోతే పుట్టగతులు ఉండవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, అంగన్వాడి నాయకులు పి నాగరత్నం, సత్యవతి, శాంతి కుమారి, నాగ పార్వతి ,వెంకటలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేగ్రంధి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు



**భీమవరం, జనవరి1(శ్రీచక్ర) :**

నూతన సంవత్సర సందర్భంగా సోమవారం భీమవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాసును భీమవరం మావుళ్ళమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ భద్రాజీ, ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, ఎన్ విజయ నాగలక్ష్మి, జి విజయలక్ష్మి, ఆర్ వెంకట రామారావు, మా ఊరి సుందరరావు, రామాయణం సత్యనారాయణ,లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భూవివాదాలు, పర్యావరణ పరిరక్షణ విభాగం ఆంధ్రప్రదేశ్ చైర్మన్ గా పర్రిపాటి శ్రీను



**భీమవరం, జనవరి1(శ్రీచక్ర) :**

భీమవరానికి చెందిన పర్రిపాటి బిబిఎస్ఎన్ గుప్త (పర్రిపాటి శ్రీను ) వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భూవివాదాలు, పర్యావరణ పరిరక్షణ విభాగం ఆంధ్రప్రదేశ్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఆయన భీమవరం మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షునిగా, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా వాసవి క్లబ్ రీజియన్ సెక్రెటరీగా, ద్వారకా తిరుమల శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ట్రస్ట్ సభ్యునిగా సేవలు అందిస్తున్నారు.కరోనా కష్టకాలంలో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఆయనలోని సేవా నిరతిని గుర్తించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు, నేషనల్ కమిటీ చైర్మన్ ఎస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ఏ గణేష్ నాయక్ వారి సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించారు.తనను ఈ పదవిలో నియమించిన వారికి పర్రిపాటి శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. మరింత మెరుగైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

## ఇద్దరు మిత్రుల కలయిక ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష

**ప్రొద్దుటూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

ఇద్దరు మిత్రులు ప్రాణ స్నేహితులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కౌన్సిలర్ ఇర్ఫాన్ భాషలు ఇద్దరు కలిసి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక కొరపాడు రోడ్డులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో అందరికీ మంచి జరగాలని ఇద్దరు మిత్రులు కలయిక చాలా ఆనందదాయకంగా ఉందన్నారు ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆకాంక్షించారు మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర విశ్వవిద్యాలయం మహిళా క్రికెట్ జట్ల ఎంపిక




**దెందులూరు, జనవరి 01 (శ్రీచక్ర) :**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి పరిధిలోని ఐదు జిల్లాల్లోని కాలేజీ లలో ఉన్న మహిళా క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ జట్టు ఎంపిక కార్యక్రమం మంగళవారం ఉదయం నుండి దెందులూరు మండలం గోపన్నపాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియేల్ అన్నారు. సోమవారం వ్యాయామ కళాశాల ఆవరణలో నతానియల్ మాట్లాడుతూ కోయంబత్తూర్ లో జరగనున్న సౌత్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జట్టుగా క్రీడా జట్టును ఎంపిక చేసేందుకు సెలక్షన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని 21 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. సెలెక్ట్ అయిన వారు కోయంబత్తూర్ లో జరిగే సౌత్ ఇండియా అంతర విశ్వవిద్యాలయాల మహిళా క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## చెవిలో పువ్వులు పెట్టి నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు




**భీమవరం, జనవరి1(శ్రీచక్ర) :**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి చెవిలో పువ్వులు పెట్టి నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు. మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 7వ రోజున భీమవరం మున్సిపల్ ఆఫీస్ వద్ద చెవులో పువ్వులు పెట్టి మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ సంఘీభావం తెలిపి మాట్లాడారు కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలను వెలకట్టలేమని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తను అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని విమర్శించారు పాదయాత్రలో ముద్దులు పెట్టి హామీలు ఇచ్చిన జగను మడమతిప్పను మాట తప్పను అన్న జగన్మోహన్ రెడ్డి ఏడు రోజుల నుండి జరుగుతున్న సమ్మెను పట్టించుకోకుండా కార్మికులపై అబాండాలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు పట్టణాల్లో పరిశుభ్రంగా ఉండాలంటే మున్సిపల్ కార్మికుల సేవ చాలా కీలకమని సమాజంలో ఆ పని ఎవరు చేయలేరని కానీ ప్రభుత్వం వారిని గుర్తించడం లేదన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 అడుగుతుంటే పెంచడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని తను ఉండటానికి ఆఫీసుల నివాస ఏర్పాటు చేయడానికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు ఇ ప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో వాళ్ల సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ ధర్నాలో సిఐటియు ఏఐసిటియు చేసిన నాయకులు బి వాసుదేవరావు జి నాని ఎం రాజు ధనలక్ష్మి బంగారు మరియమ్మ పద్మ వరలక్ష్మి ఎన్ విశ్వనాథం నేలపు అప్పన్న ఆకుల సత్యనారాయణ నేలపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కెఆర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**భీమవరం, జనవరి1(శ్రీచక్ర) :**

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సిబ్బంది, సహచర ప్రొఫెసర్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజును కలిసి పుష్పగుచ్చాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కళాశాల ప్రగతికి అందరూ సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

## భీమవరంలో ఈనెల 3 నుంచి 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

- త్యాగరాజ భవనం, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో ఉత్సవాలు.. సన్నాహాలు పూర్తి



**భీమవరం, జనవరి1(శ్రీచక్ర) :**

ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు శ్రీత్యాగరాజ మ్యూజిక్ అకాడమీ (త్యాగరాజ భక్త సభ) అధ్వర్యంలో 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు, త్యాగరాజ స్వామివారి 176వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి, కారుమూరి చినబాబు తెలిపారు. 3న ఉదయం 8.30 గంటలకు స్వామివారి ఊరేగింపు, సాయంత్రం 6.30 నిమిషాలకు సురేంద్రనాథ్ అండ్ పార్టీ 24 మంది బృందంతో నృత్యంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 4న జె యోగవందనచే వీణ కచేరి, 5న లతాంగి సిస్టర్స్ చే గాత్రం, 6న ఉదయం 10 గంటలకు శ్రీత్యాగరాజ స్వామివారి పంచరత్న కీర్తనలు, సాయంత్రం 6.30 గంటలకు బెంగళూరు బ్రదర్స్ వారిచే గాత్రం, 7న జంధ్యాల కృష్ణకుమారి బృందంచే హరికథ, 8న పోపూరి గౌరినాధ్ బృందం వారిచే పాహిరామ ప్రభో సంగీత రూపకం నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరబాద్, బెంగళూరు విశాఖపట్నం, మద్రాస్ నుంచి సంగీత విద్వాంసులు వస్తున్నారని అన్నారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రోడ్డు నా పడిన మా బ్రతుకులు

**తిరుపతి, జనవరి 1 (శ్రీచక్ర) :**

ఈరోజు 13వ రోజు దీక్షలో భాగంగా గౌరవ శాసనసభ సభ్యులు చంద్రగిరి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని కలవడం జరిగింది ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతి పత్రం సమర్పించడం జరిగింది మేము గత 18 సంవత్సరాల నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాము ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రికి మీ ద్వారా తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం మరియు విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది.

# అండర్ బ్రిడ్జి కింద వెళ్లాలంటే భయపడిపోతున్న వాహన చోదకులు





**గూడూరు రూరల్, జనవరి 1 (శ్రీచక్ర) :**

ప్రతిరోజు వాహనాలకు అంతరాయం గంటల తరబడి వేచి ఉండాల్సిందే ఇప్పటికైనా దానికి సంబంధించిన అధికారులు స్పందించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయండి అంటూ గూడూరు స్థానిక ఒకటో పట్టణం నుండి రెండవ పట్టణం కు మరియు వెంకటగిరి కి రాపూరికి వెళ్లేందుకు మార్గం మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించి ఉన్నది కానీ అందులో నుంచి వెళ్లాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి నెలకొంది అటు నుండి ఇటు దాటాలంటే కనీసం గంటల తరబడి వేచి ఉండాల్సిందే ఎందుకు ఇంత సమయం పడుతుంది ప్రతి రోజు ఇదే పరిస్థితి నెలకొంటుంది ప్రతిరోజు ఇంతలా ట్రాఫిక్ ఎందుకు అంతరాయం కలుగుతుందో తెలియని దుస్థితి ఈ రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లాలంటే వాహన శోధకులు భయపడుతూ ఉన్నారు అలాగే రెండవ అండర్ రైల్వే బ్రిడ్జి ఉండగా దాని కింద నీరు చేరి వాహనాలు ఇరుక్కుపోయి అటు వెళ్లలేని పరిస్థితి వాహన చోదకులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు దానికి సంబంధించిన అధికారులు ఏమో పట్టీ పట్టనట్టు చోద్యం చూస్తున్నారు అసలు ఎక్కడ లోపం ఉందో తెలుసుకొని ట్రాఫిక్ ఎందుకు ఇంతలా ఆగిపోతుందో ఒకసారి గమనించి వాహనచోదకులు పడే పాట్లు గమనించి వాహన చోదకులకు ట్రాఫిక్ నుండి విముక్తి కలిగించ వలసిందిగా కోరుతున్నా వాహన చోదకులు.

## చిల్లకూరు మండలం బుదనం సమీపంలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**గూడూరు రూరల్, జనవరి 1 (శ్రీచక్ర) :**

చిలకూరు మండలం కొత్త గుంట పాలెం చెందిన వ్యక్తిగా గుర్తింపు చిల్లకూరు మండలంలోని బుదనం సమీపంలో గుర్తుతెలియని వాహనం వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు కడివేడు నుంచి పత్రగుంట కి వెళ్లే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది అతను ఓ ప్రైవేటు హోటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలియజేశారు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న చిల్లకూరు పోలీసులు.

## ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి, జనవరి 1 (శ్రీచక్ర) :**

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ కార్యాలయంలో మేయర్ డాక్టర్ శిరీష ని, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత.

## అమ్మవారి సేవలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**తిరుచానూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఏఈవో రమేష్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ శేషగిరి, వి.ఐ. రామ్మోహన్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, సుభాస్కర్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మనుబోలు కోదండరామపురం ప్రాంతంలో బంగారు గొలుసు చోరీ





**గూడూరు రూరల్, జనవరి1(శ్రీచక్ర) :**

శకుంతలమ్మ అనే వృద్ధురాలు ఇంటి బయట కూర్చుని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి స్కూటీలో వచ్చిఆమె మెడలో ఉన్న రెండు సవర్ల బంగారు గొలుసు అపహరణ సిసి కెమెరాలో నమోదైన నిందితుడి వాహనం కోదండరామపురం ప్రాంతంలో నివాసముంటున్న శకుంతలమ్మ అనే వుద్దురాలు సోమవారం మద్యాహ్నం ఇంటి బయట కూర్చొని ఉంది ఇది గుర్తించిన గుర్తు తెలియని వ్యక్తి స్కూటీలో వచ్చి ఆమె మెడలో ఉన్న రెండు సవర్ణ బంగారు గొలుసును తెంచుకుని లాక్కెళ్ళాడు వృద్ధురాలు అరిచే లోపు ఆ దొంగ వేగంగా స్కూటీలో ఉడాయించాడు ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి జరిగిన సంఘటనపై బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొనసాగిన అంగన్‌వాడీ కార్మికుల సమ్మె



- **ఎస్ డబ్ల్యూ ఎఫ్ మద్దతు**

**వెంకటగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

వెంకటగిరి అంగన్వాడీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారానికి 21వ రోజులు చేరింది. సాంస్కృతిక కార్యక్రమాలు తో నిరసన తెలియజేశారు. వెంకటగిరి ఆర్టీసీ డిపో సిఐటియు అనుబంధ సంఘమైనటువంటి ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు అంగన్వాడీల దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావాన్ని తెలియజేశారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు ఉదయభాస్కర్ ఆర్ కృష్ణయ్య పెద్దయ్య మాట్లాడుతూ, అంగన్వాడీలు ఒంటరి వారు కాదని అన్నారు. మీకు అండగా లక్షలాదిమంది సిఐటియు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. సిఐటియు కి మించిన శక్తి ఇంకొకటి లేదని అన్నారు. కార్మిక వర్గం కోసం పోట్లాడే సంఘం సిఐటియు అని అన్నారు. విజయం సాధించేంత వరకు పోరాటం ఆగదని మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. అనంతరం సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డీపల్లి చెంగయ్య ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్టు సిఐటియు కార్యదర్శి ఎన్ స్వరూపరని, అధ్యక్షులు ఏ మంజుల, వెంకటగిరి మండల అధ్యక్షులు సుభాషిని మాట్లాడుతూ, వేతనాలు పెంచమని అడుగుతూ ఉంటే జగనన్న మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వేతనాలు పెంచకుండా ఉంటే పోరాటం ఆగదని అన్నారు. గ్రాట్యూటీఅమలు చేయాలని అన్నారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. సమ్మె విచ్ఛిన్నం చేయడం మానుకుని అంగన్వాడీల పట్ల సానుకూలతతో సమస్యలు పరిష్కారం చేయాలని వేతనాలు పెంచాలని అన్నారు. అంగన్వాడీల పట్ల వ్యతిరేకంగా ప్రవర్తించిన ఏ ప్రభుత్వాలు మనలేదని అన్నారు. అంగన్వాడీ అక్క చెల్లెమ్మల బాధలు అర్థం చేసుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు. లేదంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు మినీ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## మస్తాన్ యాదవ్ అభిమానుల ఆధ్వర్యంలో ఆంగ్ల సంవత్సరా వేడుకలు



**వెంకటగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో మన మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ కి విచ్చేసి మస్తాన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభసందర్భంగా మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ నందు భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ మస్తాన్ యాదవ్ ట్రస్ట్ కార్యాలయానికి విచ్చేసిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులుకా ర్యకర్తలు,అభిమానులు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అంశాలలో అమృత భారత్ ఎక్స్‌ప్రెస్



**గూడూరురూరల్, జనవరి 1 (శ్రీచక్ర) :**

పశ్చిమబెంగాల్‌లోని మాల్డా టౌన్ నుంచి బెంగళూరుకి ప్రారంభమైన అమృత భారత్ ఎక్స్ ప్రెస్ గూడూరులో ఘన స్వాగతం పలికి తిరిగి జండా ఊపి ప్రారంభించిన రైల్వే అధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు పశ్చిమబెంగాల్‌లోని మాల్డా టౌన్ నుంచి బెంగళూరు వరకు ప్రయాణించే అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటల ఇరవై నిమిషాలకు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు గూడూరు రైల్వే స్టేషన్ కు చేరుకుంది.. ఈ రైలుకు రైల్వే అధికారులు, బీజేపీ నాయకులు తదితరులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్ లో అమ్రుత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు వెంకటేశ్వర రావు. చీఫ్ కమర్షియల్ బుకింగ్ అధికారి ఆరేటి వెంకటేశ్వర రావు, డాక్టర్ సుందర కుమార్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు పలువురు సెల్ఫీలు తీసుకున్నారు...కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలులో 12 స్లీపర్ కోచ్ లు, 8 జనరల్ కోచ్ లు ప్రయాణికుల కొరకు కేటాయించబడ్డాయని , గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. అనంతరం స్టేషన్ మేనేజరు వెంకటేశ్వర రావు తదితరులు మాట్లాడుతూ...వందే భారత్ రైలు లాగే అమ్రుత్ భారత్ రైలును కేంద్ర ప్రభుత్వం ప్రారంబించిందన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన అంశాలలో ఇవి కూడా ఉన్నాయన్నారు ఒక్క అమ్రుత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు. గూడూరులో స్థాపింగ్ ఉందని, ఏ రోజుల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందో త్వరలో వివరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలక్రిష్ణమ నాయుడు, ప్రకాష్ నాయుడు, చెంచురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఆంగ్లం సంవత్సర వేడుకలు



**వెంకటగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంగ్ల సంవత్సర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీశ్రీ పోలేరమ్మను దర్శించుకుని ముక్కలు తీర్చుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు రైతులు ఈ నూతన సంవత్సర సందర్భంగా సుఖ సంతోషాలతో ఉండాలని అదేవిధంగా శ్రీ పోలేరమ్మ కోరిన కోరికలు తీర్చే తల్లి శ్రీ పోలేరమ్మ అన్నారు. అనంతరం రాష్ట్రంని అప్పులు పాలు అయిందని తెలిపారు. వైయస్ఆర్ ప్రభుత్వం ఆర్థిక వచ్చినప్పటి నుంచి ఏ గ్రామాల్లో కానీ పట్టణాల్లో రోడ్డు వేసిన దాఖలాలు లేవని రాష్ట్రంలో ప్రభుత్వం నిధులు ఎందుకు ఖర్చు పెట్టారో తెలియాస్ ఉంది అదేవిధంగా 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం ఏర్పడిన వెంటనే జగన్మోహన్ రెడ్డి కుంభకోణాలన్నీ బయటకు తీస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటగిరి టిడిపి నాయకులు డక్కిలి, బాలాయపల్లి కలువాయి, సైదాపురం మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు

**వెంకటగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలో నేదురుమల్లి నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఎన్ జే ఆర్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా వెంకటగిరి పట్టణ నియోజకవర్గ ప్రజలకు ముందుగా ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా 2023 లో సమస్యలను కష్టాలను వదిలేసి నూతనంగా ఏర్పడిన 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ ఏడాది రానున్న ఎన్నికలలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే ఏకైక నాయకుడు మన వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా నూతన సంవత్సర సందర్భంగా 20750 రూపాయలు ఉన్న పెన్షన్ ని మూడు వేలకి పెంచి ఇచ్చే ఘనత జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చరిత్రలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదని పేర్కొన్నారు. అదే క్రమంలో ప్రజల్లోకి ఇన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరలా గెలిపించుకోవాలని అన్నారు.అదేవిధంగా ఎప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అడుగులు వేశారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఈ నూతన సంవత్సర సందర్భంగా నేదురుమల్లి అధికారులు, అనధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మండలం పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిలర్లు మరియు పోలీస్ అధికారులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన సంవత్సరం లో ప్రజలు సంతోషంగా జీవించాలి

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ

**గూడూరు రూరల్, జనవరి 1 (శ్రీచక్ర) :**



నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలందరికి దేవసేనమ్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లోకి అడుగుపెడుతున్నాం ఈ నేపథ్యంలో గూడూరు నియోజకవర్గ ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వైకాపా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోనక దేవసేనమ్మ సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆమె కోరుకున్నారు. ప్రజలతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలి. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి.. రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ 2024లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని కోరుకుంటున్నా' ఆమె అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆమె ప్రజలను కోరారు.

## గూడూరు డీఎస్పి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, జడ్పీటీసీ లు

**గూడూరు రూరల్, జనవరి 1 (శ్రీచక్ర) :**




ఈరోజు నూతన సంవత్సరం సందర్భంగా, గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ని కలిసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శీనయ్య లు. ఈ నూతన సంవత్సరం మీరు మీ కుటుంబ సభ్యులు అందరూ బాగుండాలి అని మరో సారి శుభాకాంక్షలు తెలిపిన గూడూరు ఎంపీపీ గురవయ్య , చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శీనయ్య.

## ప్రముఖులను కలిసిన గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్ సభ్యులు

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు



**గూడూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులు పట్టణంలోని ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు యల్లసిరి గోపాల్ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, పెన్విర్ కంపెనీ డైరెక్టర్ ఘంటా మధు, గూడూరు ఆర్టీవో జి. ఆదినారాయణ లు పలువురిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి పూలమాలలు వేసి, పుష్పగుచ్చాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, ఉపాధ్యక్షులు పర్చూరు బాలకృష్ణ, మీజూరు మల్లిఖార్జున రావు, భవాని శంకర్ ,కమిటీ ప్రతినిధులు యళ్లంరాజు తులసి రాజు,శశి,నన్నూరు లక్ష్మణ్,కృపానిధి, మంగళపూరు శ్రీనివాసులు,సురేష్, సీ హెచ్ వీ నిరంజన్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు సచిన్ ,శివ కుమార్, సిరాజ్ ,సుబ్రహ్మణ్యం, సలీం, దాసు, నాగరాజు, ఖాదర్, ఆశిమ్,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కె.రామచంద్ర రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగానంద రెడ్డి



**తిరుచానూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

నూతన సంవత్సరం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్సిపి తూర్పు విభాగ అధ్యక్షులు %ు% తిరుచానూర్ సర్పంచ్ రామచంద్రారెడ్డి కి, పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలుపుతున్న యోగి మల్లవరం శివాలయం చైర్మన్ శ్రీధర్ రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసి నరేష్ రెడ్డి, సునీల్ రెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సురేష్ రెడ్డి (సూరి), బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ బి. యోగానంద రెడ్డి, అబ్దుల్ భాష, వాసు, వార్డు నెంబర్ మునీంద్ర రాయల్, చంద్రశేఖర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## పులివర్తి నాని కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కిషోర్ రెడ్డి, హరి రామ్ రెడ్డి, సాయి రాయిల్

**తిరుచానూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు మరియు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ %ు% చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కి పుష్ప గుచ్చంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి జనరల్ సెక్రటరీ దామ సాయి రాయల్, చిత్తూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి హరి రామ్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాపీ న్యూ ఇయర్ తెలిపిన ప్రతి అభిమానులకు నేను రుణపడి ఉంటా

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**గూడూరు, జనవరి 1 (శ్రీచక్ర) :**

నా పై ఇంత ఆదరణ చూపిస్తూ, శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతుడుని, మీ అందరి సహకారంతో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రిగా, నేను శాసన సభ్యులుగా వచ్చే నూతన సంవత్సరం వేడుకలను జరుపుకుందాం – మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ కార్యాలయం నందు ప్రజలు, నాయకులు కార్యకర్తల మధ్య ఈ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది రాష్ట్రంలో ఇపుడు జరుగుతున్న ఆరాచక పాలన గురించి మీ అందరికి తెలుసు ఇంకో 3 నెలలో ఈ ఆరాచక పాలనకు స్వస్తి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు నేను ఇక్కడే పుట్టా, మీలో ఒక్కడిగా పెరిగాను, ఇక్కడే స్థిర నివాసంతో ఉంటూ అందరికి అందుబాటులో ఉన్నాను ఒక్క ఛాన్స్ తో మన రాష్ట్రం, మన నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెంది%శీ%దో మనకు తెలుసుగతంలో అధికారంలో ఉన్నపుడు నా శక్తి మేరకు నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేసాను రాబోయే రోజులలో మీ ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు నా పై అభిమానంతో శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, వెంకటేశ్వర్లు రెడ్డి, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, గణపర్తి కిషోర్ నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,రవీంద్ర రెడ్డి, రాధా కృష్ణ రెడ్డి,ఆరికట్ల మస్తాన్ నాయుడు,జి శివకుమార్,వి శివకుమార్,అబ్దుల్ రహీమ్,జనార్ధన్‌రెడ్డి, చెంచురామయ్య, చేవూరు సురేంద్ర, మహిళలు జి లీలావతి, యమ్ శ్రావణి, డి భారతి రెడ్డి,జి శ్రీదేవి, పోలమ్మ,, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులతో నూతన సంవత్సర వేడుకలు పూర్వజన్మ సుకృతం : సీఐ రాజశేఖర్



**చంద్రగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

తల్లిదండ్రుల సమానులైన వృద్ధులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చంద్రగిరి సీఐ రాజశేఖర్ అన్నారు. 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభ సందర్భంగా సోమవారం చంద్రగిరి మండలం నాగయ్య గారి పల్లి సమీపంలోని అరుణోదయ వృద్ధాశ్రమంలో ఆయన వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అందరికీ కేక్ కట్ చేసి పంచారు. అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం తల్లిదండ్రులతో సమానులైన వృద్ధుల మధ్య గడపటం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇలా చేయటం ఎంతో మధురానుభూతిని కలిగిస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనంని కలిసి గిరి టిడిపి నేతలు

**వెంకటగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**



నూతన సంవత్సర సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డిను కలిసిన వెంకటగిరి టిడిపి నేతలు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా శాలవాలతో పుష్పగుచ్ఛంతో వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డిని సత్కరించిన ఒకటో వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ చెంగారావు, ఆవుల ప్రహ్లాదు యాదవ్, జంగాలపల్లి పాపయ్య, అనంతరం వెంకటగిరి మండలం లాలాపేట వ్యవసాయ సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు గొల్లగుంట వెంకట ముని, వెంకటగిరి పోలేరమ్మ దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు ఆవుల మోహన్ యాదవ్, గొల్ల గుంటరాము, తోపాటు వెంకటగిరి తెలుగు తమ్ముళ్లు ఆనం రామ నారాయణ రెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## పులివర్తి నానికి తెలుగు తమ్ముళ్ల శుభాకాంక్షలు

**చంద్రగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**



చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని తెలుగు తమ్ముళ్లు కలిసి పుష్ప గుచ్ఛలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుడితో ఫోటోలు దిగారు. 2024 సంవత్సరంలో నాని చంద్రగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించి కోటపైన పసుపు జండా ఎగుర వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నాని విజయానికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా తనపై అభిమానంతో తనను కలిసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## కొత్తశానంబట్లలో పశువుల పండుగ సంబరాలు



**చంద్రగిరి, జనవరి 1 (శ్రీచక్ర) :**

చంద్రగిరి మండలం, కొత్తశానంబట్లలో పశువుల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. కొడెగిత్తలను నిలువరించేందుకు యువకులు పోటీ పడ్డారు. భారీగా తరలి వచ్చిన వీక్షకులకు భోజనం తాగునీరు వసతులు కల్పించారు గ్రామస్తులు... కొత్తశానంబట్లలో పశువుల పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. పశువుల యజమానులు గ్రామ దేవతకు పూజలు చేసి కోడెగిత్తలకు, అవులకు, దూడల కొమ్ములకు రంగులు వేసి కొప్పులు తొడిగారు. రాజకీయ నాయకుల, సినీనటుల ఫొటోలతో కూడిన రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలను, నగదును, విలువైన వస్తు సామాగ్రిని, కొమ్ములకు కట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు వీధిలో పశువులను గుంపులు, గుంపులుగా వదిలారు. అల్లి అవతల నిలబడిన యువకులు జోరుగా వచ్చే కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. కొమ్ములకు అంటించిన చెక్కపలకలను సొంతం చేసుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. జల్లికట్టు ను చూడడానికి పరిసర ప్రాంతాల నుంచి యువకులు భారీగా తరలి రావడంతో సందడి నెలకొంది.

## హాస్టల్ విద్యార్థులకు పండ్లు స్వీట్లు అందజేత

**ప్రోత్సాహంతోనే విద్యార్థులకు భవిష్యత్తు బాట**

**కోట ఎస్సై పి.నాగబాబు ఆధ్వర్యంలో అందజేత**



**కోట, జనవరి 1 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక బాలసదన్ బాలికల వసతి గృహంలో చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు కోట ఎస్సై పి.నాగబాబు ఆధ్వర్యంలో పండ్లు,స్వీట్లు తదితర తినుబండరాలను సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పి.నాగబాబు మాట్లాడుతూ జనవరి ఫస్ట్ సందర్భంగా విద్యార్థులకు పండ్లు,స్వీట్లు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా చదువుల పట్ల ఆసక్తి కలిగి ఉంటారని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి బాగా చదవాలని విద్యార్థులకు పలు సూచనలు,సలహాలను అందజేశారు. చిన్న వయసులో ఉండే విద్యార్థులను ప్రోత్సహిస్తే బంగారు బాటకు చిహ్నంగా తయారవుతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోవాకాడు ఎస్ఐ పవన్,చిట్టమూరు ఎస్సై లక్ష్మీ భవాని,గోపి,స్థానిక పోలీసు సిబ్బంది సుబ్బారావు,శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్,దుర్గాదేవి, విద్యార్థినులు ఉన్నారు.

# విభిన్నంగా.. సుందరం మాస్టర్

టాలీవుడ్ కమెడియన్ వైవా హర్ష కథనాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సుందరం మాస్టర్ . ఈ సినిమాకు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్ పై మాస్ మహారాజా రవితేజ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ విడుదల తేదీని రవితేజ అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాలో వైవా హర్ష ఇంగ్లీష్ టీచర్‌గా కనిపించ బోతుండగా.. మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెటూరుకు సుందరం మాస్టర్ ఇంగ్లీష్ టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ క్రమంలో అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి అనేది సినిమా స్టోరీ.




# సంక్రాంతి సినిమాలకు పెరిగిన పోటీ

**నాసామిర రంగ విడుదలపై అనుమానాలు**

నాగార్జునతో కొత్త దర్శకుడు విజయ్ బిన్నీ తో చేస్తున్న 'నా సామి రంగ'విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. జనవరి 14న సంక్రాంతి పండగ సినిమా పోటీలో ఉన్నామని చెప్పారు. ఈ సినిమా విడుదల తేదీతో ఈసారి పోటీ చాలా రసవత్తరంగా వుండబోతోంది అని పరిశ్రమలో అందరూ ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు టించిన 'గుంటూరు కారం' తేజసజ్జ నటించిన 'హనుమాన్' ఊజీనిబీపజీని జనవరి 12న విడుదల అవుతూ ఉండగా, వెంకటేష్ నటించిన 75వ సినిమా 'సైంధవ్' జనవరి 13న, అదే రోజు రవితేజ  నటించిన 'ఈగిల్' కూడా విడుదలవుతోంది. ఇప్పుడు నాగార్జున సినిమా జనవి 14న విడుదలవుతోంది అని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇంకో పక్క తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఈ సినిమా నిర్మాతలతో సమావేశం అవుతూ వున్నారు. ఎందుకంటే కొన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం, అందుకని తేదీలు మార్చుకోండి అని అంటున్నారు, కానీ ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. అయితే తాజా సమాచారం ప్రకారం నాగార్జున 'నా సామి రంగా' సినిమా షూటింగ్ ఇంకా చాలా వుంది అని ఒక సమాచారం.




# గతేడాది నాకెంతో ప్రత్యేకం : అల్లు అర్జున్

ఐకాన్  స్టార్ అల్లు అర్జున్‌కు  గడిచిన ఏడాది ఎంతో ప్రత్యేకం. 'పుష్ప' మాస్ మసాలా చిత్రంలో ఉత్తమ నటనకుగానూ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి దాకా ఎవరూ సాధించలేని ఘనతను అల్లు అర్జున్  సాధించి చరిత్ర సృష్టించారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ఓ ట్వీట్ చేశారు. గత ఏడాది తాను ఎన్నో ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. అభిమానులు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెబుతూ.. 2023 అందించిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 'పలు విధాలుగా 2023 నాకెంతో ప్రత్యేకం. గడిచిన ఏడాది నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. కృతజ్ఞతతో ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు బన్నీ. ప్రేక్షకుల అంచనాలను అందుకునేలా దర్శకుడు సుకుమార్ 'పుష్ప2'ను రూపొందిస్తున్నారు. జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశంలో అల్లు అర్జున్ గంగమ్మ తల్లిగా కనిపించడం సినిమాకే హైలైట్‌గా ఉంటుందని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఈ ఏడాది ఆగస్టు 15న పుష్ప -2 విడుదల కానుంది.



# 3న సైంధవ్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేశ్ నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'హిట్' ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకట్ బోయనపల్లి నిర్మాత. వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రమిది కావడం విశేషం. సంక్రాంతి కానుకగా జనవరి 13న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీకి ఇంకా 12 రోజులే ఉండడంతో చిత్ర బృందం ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు పాటలకు ఆడియోన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. న్యూ ఇయర్ కానుకగా సైంధవ్ ట్రైలర్‌ను జనవరి 3న విడుదల చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ సినిమా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు సర్టిఫికెట్ అందించారు. 2 గంటల 15 నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా వస్తోంది. ఈ విషయాన్ని చిత్రబృందం సామజిక వేదికల్లో ప్రకటించింది. ఈ పాన్ ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీ స్థాయిలో నిర్మిస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.




# టిల్లు-2 పోస్టర్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది.ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**